క్లుప్తంగా

అభివృద్ధి పనుల పరిశీలన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మాల్లారెడ్డి చెరువు వద్ద ట్యాంక్‌బండ్ తరహా చేపడుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3 కోట్లతో పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాంప్లెక్స్ నిర్మాణ పనులు..



రుద్రూర్: మండల కేంద్రంలో రూ.కోటి 30లక్షలతో నిర్మిస్తున్న మండల కాంప్లెక్స్ పనులను మంగళవారం పంచాయతీ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ నెల 23న నూతన మండల కాంప్లెక్స్ (మండల పరిషత్, తహసీల్ కార్యాలయాలు) భవనాన్ని స్పీకర్ ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. పంచాయతీ డీఈ రాజేశ్వర్, ఏఈ పవన్, జెడ్పీటీసీ నరోజి గంగారాం, రైతుబంధు మండల కన్వీనర్ తోట సంగయ్య, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, మస్తాన్, పత్తి లక్ష్మణ్ ఉన్నారు.

భారీ మెజార్టీతో గెలిచి తీరుతాం



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందని ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్ఎస్ఎఫ్ గ్రౌండ్‌లో బుధవారం బూత్ కమిటీ సభ్యులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. బోధన్ పట్టణంలో 10వేల మంది బూత్ కమిటీ సభ్యులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించనున్నామని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కవిత హాజరు కానున్నారని తెలిపారు. రవిందర్ యాదవ్, వీఆర్ దేశాయ్, గంగారాం, దూప్‌సింగ్, గిర్దావర్ గంగారెడ్డి ఉన్నారు.

నాసిరకంగా 'డబుల్' ఇళ్లు



వర్ని: మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు నాసిరకంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం వారు ఆయా ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో లబ్ధిదారులు ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని, వర్షం నీటితో ఇల్లు తడిసి ముద్దవుతున్నాయని, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా సక్రమంగా లేక అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇళ్లకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మణ్, హరినారాయణ, అశోక్, సాయిలు, రాజు, నర్సారెడ్డి, శీను, శివకుమార్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో మంగళవారం ఎంపీపీ వాకిడి సంతోష్ పలువురు లబ్ధిదారులకు సబ్సిడీపై గొర్రెలను అందజేశారు. సర్పంచ్ చాచయందు, సొసైటీ చైర్మన్ భరత్ రెడ్డి, మండల పశుసంవర్ధక శాఖ అధికారి హన్మంత్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



వర్ని: రైతులకు రూ.1లక్ష రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మంగళవారం చందూరు మండలం లక్ష్మాపూర్ గ్రామంలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ అశ్విని సాయిలు, నర్సింలు పాల్గొన్నారు.

కలెక్టర్ విచారణ జరిపించాలి

ఆర్మూర్‌టౌన్: స్వాతంత్ర దినోత్సవం రోజు కల్లెడ సర్పంచ్ లావణ్య ఆత్మహత్యాయత్నం బాధాకరమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యాదర్శి జీవీ నర్సింహారెడ్డి అన్నారు. ఈ ఘటనపై కలెక్టర్ విచారణ జరిపించి న్యాయం చేయాలని లేకపోతే ఆమె పక్షణ పోరాడుతామన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం





ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేసి, జాతీయగీతం పాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, అధికారులు.. డొంకేశ్వర్ తహసీల్దార్ కార్యాలయంలో..



బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయంలో..

సాక్షి నెట్‌వర్క్ : ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో జాతీయ త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, వివిధ సంఘాల కార్యాలయాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జెండాకు వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆర్మూర్ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో జెండాను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఎగురవేశారు. బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎ మ్మెల్యే షకీల్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీ య గీతాన్ని ఆలపించారు. పలు పాఠశాలల ఆధ్వ ర్యంలో విద్యార్థులు ఉదయమే ప్రభాతభేరి నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వాతంత్ర్య సమ రయోధుల వేషధారణలో అలరించారు. అలాగే వి ద్యార్థులు దేశభక్తి గీతాలతో చేసిన సాంస్కృతి కార్య క్రమాలు అలరించాయి. నందిపేట తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు జెండాను తలకిందులుగా ఎగురవేశారు. వెంటనే గ్రహించి జెండాను కిందికి దించి సరిచేసి తిరిగి సక్రమంగా ఎగురవేశారు.



ఆర్మూర్ ఏసీపీ కార్యాలయంలో..



నందిపేట కేదారేశ్వర ఆశ్రమంలో..



నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో..



మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



రుద్రూర్ మండల పరిషత్ వద్ద..



రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో..



ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



నవీపేట తహసీల్దార్ కార్యాలయంలో..



బోధన్ ఆర్డీవో కార్యాలయంలో..



చందూరు సొసైటీ కార్యాలయంలో..



మెండోరా మండల పరిషత్ కార్యాలయంలో..



కమ్మర్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..



వేల్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో..



బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..



మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో..





ఆర్మూర్ మండలంలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



బాల్కొండ మండల కేంద్రంలో



ముప్కాల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



నందిపేట తహసీల్దార్ కార్యాలయంలో తలకిందులుగా ఎగురవేసిన జాతీయ జెండా

రిటైర్డు సైనికులకు సన్మానం

పెర్కిట్(ఆర్మూర్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మామిడిపల్లిలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో రిటైర్డు సైనిక అధికారులు గుజరాతి లక్ష్మీ నారాయణ, బొమ్మెన రాజేందర్, సాత్పుతే గిర్మాజి నూతన్, బడుగు స్వామిలను సన్మానించారు. నాయకులు జెస్సు అనిల్, నూతుల శ్రీనివాస్ రెడ్డి, పాలెపు రాజు, పోల్కం వేణు, కలిగోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని: మోస్రా గ్రామానికి చెందిన మాజీ సైనికుడు తేకులపల్లి మహేశ్వర్ రెడ్డిని మోస్రా సర్పంచ్ సుమలత రామ్‌రెడ్డి సన్మానించారు.

బాల్కొండ: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మేరా మిట్టి– మేరా దేశ్ కార్యక్రమం సందర్భంగా వీరాంజనేయుడి ఆలయంలోని మట్టిని చేతిలో పట్టుకుని పంచ ప్రాణాల ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం దేశా రాజాధానికి మట్టని పంపే కళశంలో మట్టిని నింపారు.



మోస్రా మండలంలో మాజీ సైనికుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

ఎంపీ అర్వింద్‌ను విమర్శిస్తే ఊరుకోం

నందిపేట్ (ఆర్మూర్): ఎంపీ అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని రాష్ట్ర బీజేపీ మోర్చా నాయకులు మారంపల్లి గంగాధర్ హెచ్చరించారు. మంగళవారం నందిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినయ్‌రెడ్డి బీజేపీకి రాజీనామా చేయడం బాధాకరమైనప్పటికీ, ఆయన ఎంపీ అర్వింద్‌పై అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. నాయకులు సాయిరెడ్డి, సురేందర్, చిన్నారెడ్డి, నాగ సురేష్ భోజన్న, కృష్ణ, నాగతారక్ తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్(ఆర్మూర్): బీజేపీకి రాజీనామా చేస్తూ పొద్దుటూరి వినయ్‌రెడ్డి రాసిన లేఖలో తన వల్లే పార్టీకి గత ఎన్నికల్లో భారీగా ఓట్లు వచ్చాయని అనడం సరైంది కాదని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పెర్కిట్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వినయ్‌రెడ్డి రాజీనామా లేఖను గమనిస్తే బీజేపీ సిద్ధాంతాలపై అవగాహన లేమి కనిపిస్తుందన్నారు.



నందిపేటలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

'ఉత్తమ' పురస్కారాల అందజేత





అవార్డు అందుకుంటున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి అశోక్.. ఆర్మూర్ సర్వే అండ్ ల్యాండ్ ఇన్‌స్పెక్టర్ శికారిరాజు



అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య



పారాలీగల్ సెల్ వలంటీర్ పద్మాసింగ్



ఐకేపీ సీసీ పురస్తు సరేష్

మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/భీమ్‌గల్/రుద్రూర్: జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, మంత్రి ప్రశాంత్‌రెడ్డి పలువురు అధికారులు, సిబ్బందికి ఉత్తమ ప్రతిభ పురస్కారాలను అందజేశారు. వారిలో ఉత్తమ ఉద్యోగురాలిగా మాక్లూర్ ఎంపీడీవో క్రాంతి, రుద్రూర్ ఎంపీవో సాయిలు, సిద్దాపూర్ జీపీ కార్యదర్శి గౌస్, భీమ్‌గల్ మండల ఐకేపీ సీనియర్ సీసీ నరేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, ఆర్మూర్ డివిజన్ సర్వే అండ్ ల్యాండ్ ఇన్‌స్పెక్టర్ శికారిరాజు అవార్డులు అందుకున్నారు. అలాగే ఆర్మూర్ పోలీస్‌స్టేషన్ పనిచేస్తున్న కానిస్టేబుల్స్ శంకర్, ప్రసాద్‌లు ఉత్తమసేవలు అందించినందుకు శంకర్‌కు ఉత్కృష్ట సేవా పతకం, ప్రసాద్‌కు ప్రశంసా పత్రం అందుకున్నారు.

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ కోర్టులోని అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్నాటి సమ్మయ్యకు హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర డైరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, అడ్వకేట్ జనరల్ బండ వరప్రసాద్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పారాలీగర్ వలంటీర్‌గా పని చేస్తున్న పద్మాసింగ్‌కు నిజామాబాద్‌లో జిల్లా ప్రధాన జడ్జి సునితా కుంచాల ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

దుబాయిలో పంద్రాగస్టు..



దుబాయి, అబుదాబిలోని పలు కంపెనీ కార్యాలయాల వద్ద మన దేశానికి చెందిన ప్రజలు కేకులు కట్ చేసి, పంద్రాగస్టు వేడుకలను జరుపుకున్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – గదర్-2 (హిందీ) -11.20 6.15
ఓఎంజీ-2 (హిందీ) -2.55, 9.50

స్క్రీన్-2 – భోళా శంకర్ (తెలుగు) - 9.10
12.30, 3.50, 7.10, 10.30

స్క్రీన్-3 – జైలర్ (తెలుగు) -11.15 2.40
6.05 9.30

స్క్రీన్-4 – భోళా శంకర్ (తెలుగు) -12.00
బ్రో (తెలుగు) -3.20
ఉస్తాద్ (తెలుగు) -6.15
గదర్-2 (హిందీ) -9.30

సంక్షిప్తం

టార్పాలిన్ కవర్ల అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం బీఆర్ఎస్ మండల అధక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి టార్పాలిన్ కవర్లను అందజేశారు. వీడీసీ అధ్యక్షుడు బార్ల గణపతి, ఎస్ఎంసీ చైర్మన్ వెల్మ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో రక్తదాన శిబిరం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని వలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేష్, నాయకులు నాగరాజు, జవహర్ సింఘ్, అర్వింద్, ప్రశాంత్ ఉన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని బోర్గాం గ్రామంలో హింద్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు మసూద్ అధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 23మంది యువకులు రక్తదానం చేశారని డివిజన్ రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ అహ్మద్ తెలిపారు.

క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

బోధన్‌టౌన్(బోధన్): మణిపూర్‌లో శాంతి నెలకొనాలని పట్టణంలోని అనంతయ్య చౌదరీ చర్చిలో మంగళవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతయ్య, థామస్, తిమోతీ, జ్యోతిరాజ్, ఎడ్వర్డ్ ముల్లర్, వివేక్‌రాజ్, రవి, దేవిదాస్, ప్రసాద్, డేవిడ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మురళి, యోగేష్, అజయ్, శివకుమార్, నర్సింహులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు..

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని తట్టికోట్ కాలనీలో మంగళవారం కళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే షకీల్ వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

వర్ని: మోస్రా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ మేనేజర్ గిరి ప్రసాద్ ప్రోత్సాహకాలను అందజేశారు. ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.5వేల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.

వేల్పూర్: మండలంలోని కుకునూర్ హైస్కూల్‌లో ఎస్సెస్సీలో ఉత్తమ జీపీఏ సాధించిన ఇద్దరు విద్యార్థులకు పతాని నడ్పి పోశన్న స్మారకార్థం ఆయన కుమారుడు, ఉపాధ్యాయుడు సురేందర్ రూ. 5వేల చొప్పున నగదు అందజేశారు.

విద్యార్థులకు కంటిఅద్దాల పంపిణీ

మోర్తాడ్: ఏర్గట్ల మండలం తొర్తిలో సర్పంచ్ కుండ నవీన్ మంగళవారం విద్యార్థులకు కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ సల్ల లావణ్య, ఉప సర్పంచ్ తాహేర్, ఎస్ఎంసీ చైర్మన్ మాలెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

రుద్రూర్: పోతంగల్ తహసీల్దార్ విజయలక్ష్మి బదిలీపై వెళ్తున్న మెదక్ జిల్లాకు వెళ్లనున్నారు. ఈసందర్భంగా మంగళవారం ఆమెను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ హరీష్‌ను ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కమిటీ చైర్మన్ నూకల నర్సయ్య, సర్పంచ్ వెంకటేష్, వీడీసీ చైర్మన్ శేఖర్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.